వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 86
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
డిసెంబర్ 19, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## కార్మిక భవనం కట్టాలి

మాజీ ఎమ్మెల్యే నన్నపునేనీ నరేందర్ డిమాండ్

# ఏగా కేటీఆర్





- కేసు నమోదు చేసిన ఏసీబీ
- ఫార్ములా-ఈ కార్ రేస్ లో అవకతవకలే కారణం
- ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్
- 13(1)ఎ, 13(2) పీసీ యాక్ట్ కింద కేసు నమోదు
- రాజకీయాల్లో కీలక పరిణామం

రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీలో నెంబర్ 2గా తిరుగులేని నేతగా వ్యవహరించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్ములా - ఈ కార్ రేస్ లో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఈ కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చారు. 13(1) ఎ, 13(2)పీసీ యాక్ట్, 120బి సెక్షన్ కింద నాలుగు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండా కేటీఆర్ తన సొంత నిర్ణయంతో విదేశీ సంస్థకు ఏకపక్షంగా నిధులు బదిలీ చేయడాన్ని ఏసీబీ తప్పుబడుతోంది. అయితే కేటీఆర్ ను నేరుగా అదుపులోకి తీసుకొని విచారిస్తారా లేక నోటీసులు జారీ చేస్తారా వేచి చూడాల్సి ఉంది. - వరంగల్ వాయిస్, వరంగల్ బ్యూరో

వివరాలు 2లో..



2లో..

## ఎస్సీలలో ఉప వర్గీకరణపై ఆధ్యయనం

- వినతులు స్వీకరించిన జస్టిస్ షమీమ్ అక్తర్
- ప్రభుత్వానికి నివేదిక అందిస్తానంటూ వెల్లడి



8లో..

## కొండా మురళి చిత్తశుద్ధి చాటుకోవాలి

- కార్మిక భవనానికి నిధులు కేటాయించాలి
- బీజేపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ రావు



8లో..

## రాత పరీక్ష లేకుండ రెగ్యూలర్ చేయాలి

- డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట 48 గంటల నిరసన
- వంటావార్పు చేసి అక్కడే నిద్రించిన ఏఎన్ఎంలు



8లో..

## మొగులయ్య మృతికి పలువురి సంతాపం

# ఏ1గా కేటీఆర్



- కేసు నమోదు చేసిన ఏసీబీ
- ఫార్ములా-ఈ కార్ రేస్ లో అవకతవకలే కారణం
- ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్
- 13(1)ఎ, 13(2)పీసీ యాక్ట్ కింద కేసు నమోదు
- రాజకీయాల్లో కీలక పరిణామం

**వరంగల్ వాయిస్, వరంగల్ బ్యూరో :** ఫార్ములా ఈ–కార్ రేస్ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కేటీఆర్ పేరును చేర్చారు. ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్, ప్రైవేట్ కంపెనీ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిఅను చేర్చారు. 13(1)ఎ, 13(2)పీసీ యాక్ట్, 120బి సెక్షన్ కింద నాలుగు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద ఈ కేసులను ఏసీబీ నమోదు చేసింది.

### ఆర్బీఐ అనుమతి లేకుండానే..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ కోసం ఎలాంటి అనుమతులు లేకుండానే రూ.55కోట్లు విదేశీ కంపెనీలకు చెల్లించారు. ఆ సమయంలో మునిసిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థలకు మళ్లించారనే ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అతి ముఖ్యమైన అధికారుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన సీనియర్ ఐఏఎస్ ఉన్నతాధికారి అర్వింద్ కుమార్ అడ్డదారిలో ఈ ఒప్పందం చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో కేబినెట్ అనుమతి లేకుండానే కార్ రేస్ నిర్వహణకు రూ.55 కోట్లు అడ్వాన్స్ గా ముట్టజెప్పడాన్ని సీరియస్ గా తీసుకుంది.



### 2023లో కార్ రేసింగ్..

పెట్టుబడులను రాబట్టే వ్యూహం పేరుతో గత సర్కార్ హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేసి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించింది. ఇందుకోసం భారీగానే ఖర్చు చేసింది. దీనివల్ల హైదరాబాద్ జనం నానా తిప్పలు పడ్డారు. కార్ రేస్ సీజన్–9 ఈవెంట్ నిర్వహణకు హెచ్ఎండీఏ, నెక్ట్స్ జెన్, ఫార్ములా–ఈ కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. అప్పుడు రేసింగ్ రోడ్లు, ఇతర సదుపాయాలకు హెచ్ఎండీఏ రూ.20కోట్లు, రేస్ కు ప్రమోటర్ గా వ్యవహరించిన నెక్ట్స్ జెన్ ఏజెన్సీ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. క్యాంపెయిన్ తోపాటు స్టాల్స్, సీటింగ్, స్ట్రీట్ లైట్లు, ఇతర ఖర్చులన్నీ ఏజెన్సీనే భరించింది. అయితే సీజన్–9 నిర్వహణతో హెచ్ఎండీఏ, నెక్ట్స్ జెన్ ఏజెన్సీకి భారీ నష్టమే జరిగింది.

### పార్టీ శ్రేణుల్లో ఆందోళన..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. కేటీఆర్ కు సంఘీభావం తెలిపేందుకు పార్టీ శ్రేణులు వివిధ ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి వెలుతున్నారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేటీఆర్ పై కేసు నమోదు చేశారంటూ మండిపడుతున్నారు. బెదిరింపులతో పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు క్షమించరంటున్నారు. కేటీఆర్ పై ఆరోపణలను నిగ్గుతేల్చకుండా ఎలా కేసు నమోదు చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఏసీబీ అధికారులు కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే పార్టీ పరిస్థితి ఏంటని మదన పడుతున్నారు.

# ఎస్సీలో ఉప వర్గీకరణపై ఆధ్యయనం



- విన‌తులు స్వీకరించిన జస్టిస్ షమీమ్ అక్తర్
- ప్రభుత్వానికి నివేదిక అందిస్తానంటూ వెల్లడి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్ధనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్ధనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్ధనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు హనుమకొండ ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డీఎస్సీ డీవో, ఎస్ డబ్ల్యూఓలు, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీజీఆర్జేసీ ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి

## ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి వినతి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** టీజీఆర్జేసీ హసన్పర్తి కళాశాలను క్రైస్తవ మత ప్రార్ధన ప్రదేశంగా మార్చిన ప్రిన్సిపల్ ఇందుమతిని సస్పెండ్ చేయాలని కోరుతూ అసెంబ్లీలో బీజేఎల్పీ కార్యాలయంలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ వరంగల్ విభాగ్ సహ కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ మహానగర్ అధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, దుర్గా వాహిని సంయోజిక సంతోషం నాగమణి, దుప్పెల్లి అరవింద్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి కళాశాలలో జరుగుతున్న మత ప్రచారాలపై వివరించారు. బయటి నుంచి పాస్టర్లు వచ్చి కళాశాలలో యథేచ్ఛగా మత ప్రచారాలు చేయడమే కాకుండా, విద్యార్థులను బలవంతంపు మతమార్పిడీలకు ప్రోత్సహించే విధంగా ప్రతి ఆదివారం కళాశాలలోని ఒక గదిలో ప్రార్థనలు చేయిస్తున్నారని ఆరోపించారు. టీజీఆర్జేసీ కళాశాల ప్రధాన ద్వారానికి క్రైస్తవ మతానికి సంబంధించిన స్టార్ సింబల్ ని ఏర్పాటు చేశారని, క్రిస్మస్ వేడుకల పేరుతో విద్యార్థులకు బైబిల్ పంచుతున్నారని ఆరోపించారు.

# బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

**తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో పర్యటించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ**



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మారపు మహేందర్ తల్లి బక్కమ్మ ఇటీవల మరణించగా గురువారం మృతురాలి దశదిన కర్మలో పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సీనియర్ నాయకుడు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తూనం శ్రవణ్, పెద్ది ప్రవీణ్, తదితరులున్నారు.



పెద్దవంగర మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్ద వంగర మండలం, చిట్యాల గ్రామంలో కోట భిక్షం, ఎదురు సుధాకర్ ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చిన్నవంగర గ్రామంలో యాసారపు ఎల్లయ్య, యాసారపు లక్ష్మి ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ద వంగర మండల కేంద్రంలో ఎడవెల్లి సోమలక్ష్మి, ఉడుగుల సోమయ్య, ఇటీవల మృతిచెందగా, బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ హామ్యా నాయక్, మండల ప్రెసిడెంట్ ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి, శ్యామ్, గోపాల్, వేణు, సుధాకర్, నరేందర్ రెడ్డి, శ్రీను, వివిధ గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు, తదితరులున్నారు.

# షెడ్యూల్ కులాల కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు:** మండలానికి చెందిన జిలకర యాలాద్రి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషనర్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జిలకర యాలాద్రి తెలంగాణ రాష్ట్ర బైండ్ల కులం రాష్ట్ర కార్యదర్శి హెూదాలో కలిసి, ఏ బి సి డి వర్గీకరణలో, భాగంగా బైండ్ల కులాన్ని బీ గ్రూపు నుండి మార్చి ఏ గ్రూపులో లో చేర్చి ఏడు శాతాన్ని తగ్గించకుండా 8శాతం వరకు పెంచాలని వినతి పత్రం సమర్పించారు. జిలకర యాలాద్రి మాట్లాడుతూ ఆరు లక్షల జనాభా పైచిలుకు ఉన్న బైండ్ల కులాన్ని ఏలో చేర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బైండ్ల కుల సంఘం రాష్ట్ర వారికి ప్రెసిడెంట్ గంగుల శ్రీనివాసు, జిలుకర కృష్ణకర్, రాష్ట్ర నాయకులు వనం ఏకాంతం తదితరులు ఎస్సీ కులాల ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు.

# సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై



**వరంగల్ వాయిస్, పరకాల :** శాయంపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా నిజాయితీతో పని చేయాలని సిపి నూతన ఎస్.ఐకి సూచించారు.

# అమిత్ షాను కేబినేట్ నుంచి బర్తరఫ్ చేయాలి



వరంగల్ వాయిస్, గణపురం : కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్‌ను అవమానించి మాట్లాడారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేపాక రాజేందర్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శనిగరపు రాజేందర్ వేరువేరుగా తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో వారు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అంబేద్కర్ పేరును పదేపదే జ్ఞాపకం చేసుకోవడం మాని దేవుని పేరు స్మరించుకుంటే స్వర్గం లభిస్తుందని కించపరచడం, భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్‌ను అవమాన పరచడపై మండిపడ్డారు. బిజెపి నాయకులకు రాజ్యాంగం, అంబేద్కర్ అంటే విలువ లేదని తెలుస్తుందని మండిపడ్డారు. ప్రధానమంత్రి మోడీ కూడా అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించకపోవడం చూస్తే వారికి అంబేద్కర్‌పై ఎంత గౌరవం ఉందో ఇట్టే అర్థమవుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ను అవమానపరిచి యావత్ భారత ప్రజల మనోభావాలు అమిత్ షా రాజీనామా చేయాలని లేదా ప్రధానమంత్రి మోడీ అమిత్ షాతో క్షమాపణ చెప్పించాలని కోరారు. లేనిపక్షంలో అతని పదవి నుండి మోదీ తొలగించాలని ఆర్ రాజేందర్ ఎస్.రాజేందర్ మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి చోటేమియా, కే శ్రీనివాస్ ఓ. కృష్ణ, డి దుర్గయ్య, అంబేద్కర్ సంఘీభావ నాయకులు టీ రాధాకృష్ణ, జె శంకర్, ఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు దొంగిలించిన వ్యక్తి అరెస్టు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** ఓ వ్యక్తి కిరాణం షాపులో సిగరెట్ కొనుక్కొని చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖంపై కారం జల్లి మెడలోని పుస్తెలతాడు గుంజుకొని పారిపోయాడు. అతడి అరెస్ట్ వివరాలు పోలీసుల తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి నెపంతో షాపులను కిరాణా దుకాణాలను రెక్కీ చేసుకొని ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ దొంగతనాలు చేస్తున్నాడు. గత రెండు నెలల క్రితం సిద్దిపేటలో రూమ్ కిరాయి కావాలనే నెపంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు మెడలోని చైన్ దొంగతనం చేసి పారిపోయినాడు. అదే విధంగా ఈ నెల 10న మధ్యాహ్నం ఇందిరమ్మ కాలనీలో-2 కిరాణా షాపులో కొండపర్తి సుమలత అనే మహిళ ఒంటరిగా ఉండడం గమనించి సిగరెట్ కావాలని అడిగి చిల్లర ఇచ్చే క్రమంలో మహిళ ముఖంపై కారం పొడిం చల్లి మహిళ మెడలోని పుస్తెలతాడు గుంజుకొని పారిపోయినాడు. బుధవారం ఏనుమాముల పోలీస్‌లు



నిందితుడు హుకుమ్ సింఘ్ లోదిని చాక చక్యంగా పట్టుకొని మహిళా మెడలో నుండి దొంగిలించిన రెండున్నర తులాల పుస్తేల తాడును రికవరీ చేశారు. నిందితుణ్ణి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ రాఘవేందర్, ఎస్ ఐ శ్రీకాంత్ సిబ్బందిని మామునూర్ ఏసీపీ తిరుపతి అభినందించారు.

# కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్న చల్లా

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ఆర్.ఆర్.గార్డెన్స్ (భూపాలపల్లి రోడ్డు)లో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కావున పరకాల పట్టణ, పరకాల, నడికూడ, దామెర మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు ప్రకటనలో కోరారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రతీ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన గావించి , క్రీడా కారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రతిభను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ క్రీడ పోటీలలో 36 రకాల క్రీడా పోటీలను నిర్వహించనున్నమని , ఈ పోస్టులలో విజయం సాధించిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి, జిల్లా విద్యాశాఖాధికారి, రవీందర్ రెడ్డి, జిల్లా క్రీడా శాఖ అధికారిని జ్యోతి, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి పద్మావతి సునీత క్రీడాకారులు అతిథులు పాల్గొన్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATERV WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం 19, డిసెంబరు 2024

## వైభవంగా శివాలయంలో మండలపూజ



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండల కేంద్రంలోని శ్రీశ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి ఆలయం లో పునః ప్రతిష్ట కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని శివాలయంలో 41 రోజులకు గురువారం మండల పూజ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. మహా గణపతి పూజ, పుణ్యాః వాచనం, మంటపారధన, మహా రుద్ర నవగ్రహ సహిత హెూమం, 108 కలశ సహిత రుద్ర నమక చమక సహిత మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా దర్శనం, మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వచ్చునూరు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ, వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

### విద్యార్థులకు షీ టీంల పనితీరుపై అవగాహన

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ పరిధిలోని అక్షర కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్ ఆదేశాల మేరకు షీ టీం ఎస్సై సునంద సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్‌కు గురికాకుండా ఎస్ఐ కరుణాకర్ అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని, చదువుకునే పాఠశాలలో కానీ




బయట గాని ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించిన, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే షీ టీమ్స్ నెంబర్ 8712656935 సమాచారం అందించాలని సూచించారు. ఈ సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, ఫోక్సో చట్టం, డయల్ 100 ప్రాముఖ్యత, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పై అవగాహన, మానవ అక్రమ రవాణా మద్యపాన నిషేధంమొదలగు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ కం హెచ్ఎం బిజు పీటర్, అధ్యాపక సిబ్బంది 160 మంది విద్యార్థులు, షీటీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్, భరోసా సిబ్బంది జోష్ణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

### పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

### 19వ డివిజన్‌లో 94వ బూత్ అధ్యక్ష ఎన్నికలు

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ జిల్లా బిజెపి సంస్థాగత పర్వం (2024) కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 19వ డివిజన్ పరిధిలోని నూతనంగా బూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన ముచ్చర్ల ప్రభాకర్ (94 బూత్)ను, బూత్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా గురువారం వారికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నియామకపత్రం అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీ సాధారణ కార్యకర్తను కూడా సమున్నత స్థానానికి చేర్చే పార్టీ, బిజెపి సభ్యత్వం అసలైన



భారతీయ వారసత్వం అని అన్నారు. తెలంగాణలో బీజేపీ 40లక్షల సభ్యత్వాలతో, 45వేల సభ్యత్వాలతో అనూహ్య స్పందన వచ్చిందని, వ్యక్తులకు జేజేలు కొట్టే వాళ్ళు కాదు బీజేపీ సింద్ధాంతానికి జేజేలు పలికే సైనికులు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీని ముందుండి నడిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, 19వ డివిజన్ ఎన్నికల అధికారి సముద్రాల పరమేశ్వర్, బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గడల కుమార్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, బిజెపి 19వ డివిజన్ అధ్యక్షుడు మామిడాల సతీష్, సీనియర్ నాయకులు అల్లి అజయ్, పగడాల సుదర్శన్ కోటి చింతనూరి రాము, కరుణాకర్ బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సూర్ణపు సోమయ్య

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలో నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పట్టణం సిపిఎం టు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ డిఈ ఉపేందర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుండి రజాల్ పేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా పేదలు మధ్యతరగతి ప్రజలు ఇండ్లను కోల్పోయారు. అయినా సెంట్రల్ లైటింగ్ వస్తుందని సంతోషపడి అభివృద్ధికి ఆటంకం కాకుండా ప్రజలు ఉన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం మాట తప్పి



ఇప్పుడు నెహ్రూ సెంటర్ నుండి బాబు నాయక్ తండ క్రాస్ వరకే డివైడర్ సెంటర్ లైటింగ్ చేస్తామని చెప్పడం శోచనీయమని విమర్శించారు. ఆ రోడ్డులో ఎక్కువ శాతం నిరుపేదలు నడుస్తారు, పత్తిపాక మంగలి కాలనీ సాంక్రియ తండా ప్రజలకు డివైడర్ సెంట్రల్ లైటింగ్ అందని ద్రాక్షలాగా మారిందన్నారు. వెంటనే నెహ్రూ సెంటర్ నుండి మంగలి కాలనీ వరకు డివైడర్ ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, టూ టౌన్ కమిటీ సభ్యులు నక్క సైదులు, ఎర్ర శ్రీనివాస్, ఎస్ కే తజ్జు, ఎండి రజాక్, లాలయ్య, పులుగుజ్జు వెంకన్న, మందుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మహా అన్నదానం

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి క్షేత్రంలో గురువారం పరకాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు బిక్ష పెట్టి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రముఖ వైద్యులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు దేవనూరి



మేఘనాథ్, సిరంగి సతీష్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు కానుగుల గోపీనాథ్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, ఆలయ గురు స్వామీ మాణిక్యం బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు కొయ్యల చిన్న మొగిలి (55) తీవ్ర అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. దీంతో అతని కుటుంబపరిస్థితులు తెలుసుకున్న స్థానికంగా ఉన్న గీత కార్మిక సంఘం నాయకులు మృతుడు చిన మొగిలి కుటుంబానికి గురువారం రూ. 10వేల అర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబసభ్యులు గీత కార్మిక సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కల్లుగీత సంఘం అధ్యక్షులు మాదాసు రవి, గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షాను మంత్రిగా తొలగించాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న మాట్లాడారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న కేంద్ర హెూం మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై తప్పుడు వ్యాఖ్యానాలు చేయడం తన స్థాయిని దిగజార్చిందని అన్నారు. ఏ భారత రాజ్యాంగం అయితే తనను హెూం మంత్రి చేసిందో ఆ రాజ్యాంగ రచన కర్త దేశ ప్రజానీకానికి దిశను దశలు సూచించే అంబేద్కర్ పట్ల మాట్లాడిన తీరు అసభ్యకరంగా ఉందన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి గత 11 సంవత్సరాలుగా దేశంలోని సర్వ సంపదలను ప్రజల శ్రమ శక్తిని అధాని, అంబానీ లాంటి కార్పొరేట్ దోపిడీదారులకు బీజేపీ అప్పజెప్పిందన్నారు. కార్పొరేట్ శక్తుల యదేచ్ఛ దోపిడీకి ఆటంకంగా ఉన్న రాజ్యాంగాన్ని సామాజిక న్యాయ సూత్రాలను తుంగలో తొక్కి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశాడని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని చంద్రన్న డిమాండ్ చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు తేలిగ్గా తీసుకోరాదని ఆయన అన్నారు. పరివార్ శక్తుల అంతర్గత భావనల్లో భాగంగా అనేక సందర్భాలలో బిజెపి ఆర్ఎస్ఎస్



నాయకులు రాజ్యాంగం పట్ల దళిత, గిరిజన, బడుగు బల హీన వర్గాల పట్ల అగ్రకుల, బ్రాహణికల్ అహంకరపు ధోరణితో చేస్తున్న వ్యాఖ్యల కొనసాగింపే కేంద్ర హెూం మంత్రి నిండు పార్లమెంటులో ఇలాంటి వెకిలి మాటలోని అసలు అర్థం అని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం దాని హిందుత్వ విధానాల ప్రమాదాన్ని గుర్తించి ఐక్య ఉద్యమాలకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. లేదంటే జర్మనీలో హిట్లర్ ఇటలీలో ముస్సోలిన్ లాగా జాతి అహంకారపు ఊన్మాద ప్రేరేపిత చర్యలను తీవ్రతరం చేస్తారని ఆయన అన్నారు. దీనికి వ్యతిరేకంగా జరుగు ఉద్యమంలో ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సమావేశంలో మాస్‌లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిళ్ళ కంటి సూర్యం, బండపల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు, పైండ్ల యాకయ్య, బూర్గుల మోష తదితరులు పాల్గొన్నారు.

- విధి నిర్వహణలో ఘనాపాటి
- ఎస్సై నుంచి నాన్ క్యాడర్ ఎస్పీ వరకు ప్రస్థానం
- నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం
- ఎన్నో అవార్డులు, రివార్డులు ఆయన సొంతం
- టెక్నాలజీలో నిత్య విద్యార్థి

పోలీస్ శాఖలో ఆయన ఆణిముత్యం. విధి నిర్వహణలో ఘనాపాటి. సాధారణంగా పోలీసుల్లో కనిపించే కరుకుదనం గాని, అధికారుల్లో ఉండే కఠినత్వంగాని ఆయనలో కనిపించవు. మనసులో, మాటలో అంతా మంచితనమే. పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్న ఆయనే.. రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఎస్పీ దండుగుడు రమేష్.



# పోలీసుల్లో ఆణిముత్యం

## ఇంటెలిజెన్స్ ఎస్పీ దండుగుడు రమేష్



విధి నిర్వహణలో ' రూల్స్ 'ను నిక్కచ్చిగా పాటించే ఆయన నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం. శాఖ పరంగా వ్యూహరచన నిపుణుడు, మృదుస్వభావి, అందరితో ప్రేమగా ఉండే వ్యక్తిత్వం ఆయన నైజం. దిగువ సిబ్బందిని కూడా బాగా చూసుకునే మంచి మనసున్న ఆఫీసర్. పోలీస్ శాఖలో ఎస్సైగా, సీఐగా, డీఎస్పీగా, అడిషనల్ ఎస్పీగా ప్రస్తుతం ఎస్పీగా తనదైన ముద్ర వేసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పోలీస్ వృత్తిలోనే నిమగ్నమై టాప్ లీడర్లు, సంఘవిద్రోహ శక్తుల సమాచారాన్ని సేకరించి నేరాల నియంత్రణకు ప్రయత్నిస్తున్నారు. క్రైమ్ రేటు శాతం తగ్గుదలకు నిర్విరామ కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఇంటలిజెన్స్ విభాగానికి సంబంధించి తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఆయన మొహమాట పడరు. పోలీసు ఉన్నతాధికారులు, నిపుణులతో చర్చించి అవగాహన పెంచుకునేందుకు అనునిత్యం ప్రయత్నిస్తారు. పోలీస్ శాఖలో జెంటిల్ మెన్ గా పేరు గడించిన దండు గుడు రమేష్ ఎందరికో ఆదర్శం!

### నిరుపేద కుటుంబం నుంచి..

రెక్కాడితే గాని.. డొక్కాడని నిరుపేద మేదరి కుటుంబంలో జన్మించిన దండుగుడు రమేష్ స్వయంకృషితో, ఆచరణాత్మకమైన వ్యూహాలతో నాన్ క్యాడర్ఎస్పీ స్థాయికి ఎదిగారు. తన లక్ష్యాన్ని సూటిగా నిర్ధారించుకొని, దాని సాధనకు పథకం ప్రకారం వ్యవహరించడంలో ఆయన దిట్ట. ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామంలో 1971 జులై 21న దండుగుడు గౌరీ లక్ష్మి, మల్లయ్య దంపతులకు రమేష్ జన్మించారు. వీరి పూర్వీకులది శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామం. వీరి నానమ్మ, తాతయ్య దండుగుడు కొమురమ్మ, పుల్లయ్య. చిన్నతనంలో వీరి తల్లిదండ్రులు జీవనోపాధి కోసం వెంకటాపూర్ వెళ్లిపోయారు. రమేష్ రోడ్డు పక్కన పూరి గుడిసెలో జీవిస్తూ.. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలలో చదువుకున్నారు. బీఏ డిగ్రీ పూర్తి చేసిన ఆయన వ్యవసాయ కూలీగా, ఎల్ఐసీ ఏజెంట్ గా, గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ గా, గ్రంథాలయంలో లైబ్రరీ అసిస్టెంట్ గా, ఆ తర్వాత కొంతకాలం జర్నలిస్టుగా పనిచేశారు. 1994లో నెక్కొండ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొన్ని మాసాలు సేవలందించారు. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన విద్యావంతురాలు వందనను ఆయన వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. ప్రదీప్ చంద్ర, ప్రవీణ్ చంద్ర .వీరు ఉన్నత విద్యావంతులు.

### ఎస్సై నుంచి.. నాన్ క్యాడర్ ఎస్పీ వరకు ప్రస్థానం..

దండుగుడు రమేష్1995లో సబ్ ఇన్ స్పెక్టర్ గా నియామకమై ఆగస్టు 18న హైదరాబాదులోని 'అప్పా'కు శిక్షణకు వెళ్లారు. ట్రైనింగ్ లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ కింద సీఎం సర్వీస్ రివాల్వర్ తో సహా ఐదు బంగారు పతకాలను సాధించారు. తొలుత ఖమ్మం జిల్లా వైరాతో పాటు కొత్తగూడెంలో నక్సల్స్ నిరోధక టీంలో పనిచేశారు. 2007లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా, 2013లో డీఎస్పీగా ప్రమోషన్ పొందారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తూ 2019లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది సేవలందించారు.2024 డిసెంబర్ 16న నాన్ క్యాడర్ ఎస్పీగా ప్రమోషన్ పొందిన రమేష్ అదే విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. కలలు కనాలి.. వాటి సాకారానికి కష్టపడాలని బోధించే రమేష్ ప్రభుత్వం నుంచి మొత్తం 105 ప్రశంసా పత్రాలు, క్యాష్ అవార్డులు, జీఎస్ఈ, ఎంఎస్ఈలు పొందారు. 2010లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2018లో రాష్ట్ర సేవా పతకం, 2021లో ఇండియన్ పోలీస్ మెడల్ సాధించారు. 2022లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో జరిగిన ప్రపంచ ఇంటెలిజెన్స్ టెక్నికల్ సదస్సులో ఆయన పాల్గొని తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపచేసారు.

### చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..

**- ఇంటెలి జెన్స్ ఎస్పి రమేష్**

విద్యార్థి దశ నుంచే సామాజిక విలువలు, హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకున్నట్లయితే నేరాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. ఓవైపు ఆయన తన విధి నిర్వహణలో భాగంగా పనులు చేస్తూనే .. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 120 ప్రభుత్వ విద్యాలయాల్లో 30 వేల మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఎవరెస్టు శిఖర అధిరోహకులు పూర్ణ, ఆనంద్ పేరిట ప్రతి ఏటా గోల్డ్ మెడల్ ను ప్రదానం చేస్తున్నారు. చదువుతోనే గుర్తింపు వస్తుందని, అందుకోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. జీవితంలో కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలను ఆస్వాదించ గలుగుతామంటారు. ప్రతి విద్యార్థి అద్దంలా ఉండాలని, విలువలు పెంపొందించుకోవాలని, అలాగే న్యాయ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలంటారు. కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై అత్యాచారాలు, దాడులు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. మంచిని పంచడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని, జీవితంలో స్థిరపడిన వారంతా పుట్టిన ఊరిని, చదువుకున్న బడిని మరవరాదన్నారు. సామాజిక స్పృహతో నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు. కన్నవాళ్ల కంట కన్నీళ్లు చూడొద్దంటారు. చిన్న చిన్న విషయాలకే క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకోవద్దంటూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. మనిషి వ్యక్తిత్వమే సమాజంలో ఉన్నతంగా నిలిచేందుకు దోహదం చేస్తుందని, విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఎస్పీ దండుగుడు రమేష్ తెలిపారు. ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని ఆయన పేర్కొన్నారు.

















# అమిత్ షాను సస్పెండ్ చేయాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంబేద్కర్ ని అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రిమండలి నుంచి సస్పెండ్ చేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రె పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా మీద చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్, మైనార్టీ విభాగం చైర్మన్ అజీజ్, డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత, బాబు, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు ఆరూరు సాంబయ్య, తాళ్లపల్లి విజయ్, భీమ వినయ్, ఎంవి రాజు, ఆనంద్ పాల్, అడ్వకేట్ మహేందర్, భాస్కర్, రమేష్,,కిరణ్,,నరేందర్,,మహిళా నాయకురాలు తాళ్లపెల్లి మేరీ, సుధాకర్,,రాజు,,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమిత్ షాను భర్త రఫ్ చేయాలి

- ఖిలా వరంగల్ లో దిష్టిబొమ్మ దహనం
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఖిలా వరంగల్ పడమరకోటలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన అలా మాట్లాడడం బ్రాహ్మణీయ దురాహంకారానికి నిదర్శనమన్నారు. ఈరోజు అణగారిన వర్గాలకు వివిధ వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ అంబేద్కర్ దే అని గుర్తు చేశారు. గత దశాబ్దంగా దళిత మైనారిటీ జాతులపై వివిధ వర్గాల హక్కులపై మోడీ ప్రభుత్వం దాడులు చేస్తున్నదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, టీపీకేవీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మైదం సంజీవ, అంబేద్కర్ సంఘం నాయకులు మోహన్, మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యం, మైదం పాణి, బండి కుమారస్వామి, పీవైఎల్ జిల్లా నాయకులు హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు హేయం

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హేయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా బేషరతుగా దేశ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్రం, సామాజిక మార్పు కోసం జరిగిన విప్లవానికి ప్రతీక పేర్కొన్నారు. అంబేద్కర్ ది కోట్లాది పీడితులకు న్యాయం, హక్కులను అందించిన ఒక చారిత్రక ఉద్యమం అన్నారు. అంబేద్కర్ ను దేవుడితో పోల్చడం, ఆయన ఆలోచన తత్వాన్ని, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను తగ్గించడానికి చేసిన ప్రయత్నం అన్నారు. ఇది బిజెపి సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య విలువల పట్ల అవహేళనకు సంకేతం అన్నారు.




# అనుమతులు రద్దు చేయాలి

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అజాంజహి మిల్లు వర్కర్స్ యూనియన్ కార్యాలయం కూల్చి వేయడంతోపాటు ఆ భూమిలో కాసం షాపింగ్ మాల్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీకి చెందిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం గ్రేటర్ వరంగల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి పత్రం అందజేశారు. అదే విధంగా అక్రమంగా అనుమతులు మంజూరు చేసిన వారిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, కుసుమ సతీష్, కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, చాడ స్వాతి, బైరి లక్ష్మి, రావుల కోమల, గుజ్జుల వసంత, జలగం అనిత, ఆడేపు స్వప్న, గందే కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓల సంఘం అధ్యక్షుడిగా ఆంజనేయులు





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కేంద్ర సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా హసన్ పర్తి ఎంపీడీఓ జూలూరు ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. గురువారం హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.విద్యాలత ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని 11 మంది ఎంపీడీలోలు పాల్గొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా నందం విజయకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రామడుగు లక్ష్మీ ప్రసన్న, కార్యవర్గ సభ్యులుగా గుండె బాబు, కమటం అనిల్ కుమార్ లు ఎంపికయ్యారు. ఈ ఎన్నికల్లో సహాయ ఎన్నికల అధికారిగా హనుమకొండ జిల్లా ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.రవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఎంపీడీఓ ఫనిచంద్ర, నడికుడ ఎంపీడీఓ శ్రీనివాస్, భీందేవరపల్లి ఎంపీడీఓ వీరేశం, జిల్లా పరిషత్ హన్మకొండ కార్యాలయ పర్యవేక్షకులు బి.రాంబాబు, జి.సునిల్, జి.రామ్మోహన్, వి.సురేష్ పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**హాస్టల్ యజమానులతో సీపీ అంబర్ కిషోర్ ఝా సమీక్ష**

**వరంగల్ వాయిస్, క్రైం :** ప్రైవేట్ హాస్టల్స్ యజమానులు తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా హనుమకొండ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని ప్రైవేట్ హాస్టల్స్ యజమానులతో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో సీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం తీసుకోవల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇందులో ప్రధానంగా హాస్టల్ వచ్చి పోయే వారి వివరాలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకోవాలని, అలాగే హాస్టల్ లో ఉండే వారి దినచర్యపై నజర్ పెట్టాలన్నారు. రాత్రి సమయాల్లో వారిని బయటికి వెళ్లేందుకు అనుమతించవద్దని, వీరి కోసం వచ్చే వారి గురించి తగిన సమాచారం తీసుకోవాలని సూచించారు. స్థానిక పోలీసుల సహకారం తీసుకొనే విధంగా యాజమాన్యం ఈనెల 31 తారీకులో తగు చర్యలు తీసుకోవాలని, జనవరి నుంచి హాస్టల్స్ ముమ్మరంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. సూచనలు పాటించని హాస్టల్స్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఏఎస్పీ భట్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్లు సతీష్, రవి కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి

**ఎస్సై కొంక అశోక్**

**వరంగల్ వాయిస్, దామెర :** దామెర పోలీస్ స్టేషన్ పరిధి ఊరుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల నేస్తం – చైల్డ్ లైన్ పై ఎస్సై కొంక అశోక్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే 1098 కానీ, పోలీసులకు కానీ సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా శ్రమించాలన్నారు. అంతేకాకుండా సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ టీయూ ఇంచార్జి వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, 1098 నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఆకట్టుకుంటున్న వెంకీ సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# అలాంటి వాడే కావాలి..

## - రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప–2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది. రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి. అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడిరది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.





## జానపద కళాకారుడు
# మొగిలయ్య కన్నుమూత

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతోపాటు కుటుంబ విలువలను బలగం సినిమాలో కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన మొగిలయ్య (67).. బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ సినిమా క్లైమాక్స్‌లో మొగిలయ్య పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నది. కొన్ని రోజులుగా ఆయన కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మొగిలయ్య చికిత్స కోసం బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ప్రముఖ నటుడు చిరంజీవి, బలగం దర్శకుడు వేణు ఆర్థికసాయం చేశారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయనను వరంగల్‌లోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విశమించడంతో నేడు చివరిశ్వాస విడిచారు.

### మొగిలయ్య మృతిపై సీఎం రేవంత్ సంతాపం

తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన ''బలగం'' సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తగ్గేదేలే.. బేబీజాన్ ప్రమోషన్‌లో
# మంగళసూత్రంతో కీర్తిసురేష్

బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్. నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది కీర్తిసురేశ్. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది బేబిజాన్ టీం. కాగా కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వెడ్డింగ్ తర్వాత కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా పక్కా ప్రొఫెషనల్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. రెడ్ డ్రెస్‌లో టీంతో కలిసి కనిపించగా.. మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి పెళ్లి తర్వాత కూడా సినిమాల విషయంలో ఏ మాత్రం తగ్గేదే లే అంటూ చెప్పకనే చెబుతోందంటున్నారు నెటిజన్లు, అభిమానులు, ఫాలోవర్లు. అంతేకాదు పెళ్లి తర్వాత వస్తున్న హిందీ డెబ్యూ సినిమా సక్సెస్ అవ్వాలని విష్ చేస్తున్నారు.





# నేను కార్మికుల పక్షపాతిని

- కార్మిక భవనం స్థలం 'కుడా' పరిధిలో లేదు
- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నా.. ఒక బీసీ నాయకుడిగా ఇంతవరకు వచ్చానంటే అది ప్రజల పుణ్యమే..నేను ఎప్పుడూ కార్మికుల పక్షపాతిగానే ఉన్నానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చెప్పారు. గురువారం 'O' సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొండా మురళి మాట్లాడుతూ అజంజాహి మిల్స్ గ్రౌండ్ లోని స్థలాన్ని కొండా మురళీ కబ్జా చేశాడంటూ కొందరు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఆదుకోవడమే తప్ప.. కబ్జాలకు పాల్పడడం కొండా మురళి చరిత్రలో లేదన్నారు.

### కుడా పరిధిలో లేదు..

అజంజాహి మిల్స్ గ్రౌండ్ లోని కార్మిక భవనం స్థలం కుడా పరిధిలో లేదని కొండా మురళి చెప్పారు. కాసం నమః శివాయ తన షాపింగ్ మాల్ నిర్మాణం కోసం హైదరాబాద్ లో తనను కలిసినట్లు చెప్పుకొచ్చారు. నమః శివాయను దగ్గరికి తీయడంలో నా స్వార్థం కూడా ఉందన్నారు. ఇప్పటివరకు ఆయనకు దగ్గరగా ఉన్న కేటీఆర్, కేసీఆర్, కవిత దూరం అవుతారన్న తలంపుతోనే నేను దగ్గరకు తీసుకున్నానన్నారు. అజంజాహి కార్మికుల ఆశయం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అదే స్థలంలో కార్మిక కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ఆజంజాహి భూముల జోలికి వెళ్లిన వాళ్ళు అందరు నష్టపోయారని గుర్తు చేశారు. ఆజంజాహి భూస్థలం పేద కార్మికులకే చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆజంజాహి మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

# కొండా మురళి చిత్తశుద్ధి చాటుకోవాలి

- కార్మిక భవనానికి నిధులు కేటాయించాలి
- బీజేపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ రావు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి చిత్తశుద్ధి ఉంటే కార్మిక భవనానికి వెంటనే శంకుస్థాపన చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్ చేశారు. మీరు చేసిన వ్యాఖ్యలకు స్వచ్ఛందంగా కార్మికుల తరపున స్వాగతిస్తున్నానన్నారు. అజం జాహిబ్ మిల్ స్థలంపై ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ ల్యాండ్ గా చెప్పుకొంటున్న కార్మిక భవనం స్థలంలో వరంగల్ ప్రాంతానికి చెందిన కార్మికులందరికీ చెందె విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 3, 4 రోజుల్లో కార్మికుల భవనానికి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వంలో ఉన్న అధికారులు 70సంవత్సరాల చరిత్ర కలిగిన భూమిలో ప్రైవేట్ భవనానికి ఎలా అనుమతులు ఇచ్చారంటూ మండిపడ్డారు. అనుమతి ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజిరెడ్డికి వారసులు లేరన్న విషయాన్ని గుర్తించాలి. ఇట్టి స్థలాన్ని కబ్జా చేసిన వ్యాపారవేత్తతో స్వచ్ఛందంగా ప్రకటన చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, వంగల సమ్మిరెడ్డి, వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక భవనం కట్టాలి

- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ డిమాండ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆజం జాహి మిల్ కార్మికులకు చెందిన స్థలంలో కార్మిక భవనం నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ డిమాండ్ చేశారు. శివనగర్ లోని తన నివాసంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలు పెడితే కొరకని, వెన్న పెడితే చీకని అమాయకులు ఈ స్థల పూజలో పాల్గొన్నారా అంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ నగరంలో గత రెండు రోజులుగా ఆజాంజహి మిల్ స్థలం ఎపిసోడ్ నడుస్తోందన్నారు. 2023 మార్చి నెలలో ఎవ్వరికీ సంబంధం లేకుండా ఆ స్థలాన్ని కాసం నమశివాయ కొనుగోలు చేశాడని ఆరోపించారు. ఈ స్థల విషయం మా దృష్టికి రాగానే కలెక్టర్ కు ఇతర ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. అయితే స్థలం విషయంలో కొండా మురళి స్పష్టతలేని మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కబ్జాలకు పాల్పడేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కార్మికుల స్థలంలో కార్మిక భవనం కట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో మేము తిరిగి అధికారంలోకి రాగానే ఆ స్థలంలో కార్మిక భవనం నిర్మాణం చేపడతామని నరేందర్ ప్రకటించారు. అజాం జాహి మిల్లు కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి..30 ఏళ్లుగా కృషి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి గత 30ఏళ్లుగా నా శాయశక్తులా కృషి చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. నా నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యం అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సింగపురం ఇందిరకు, నాకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. రాజకీయంగా నేను చేయని పదవులు లేవన్నారు. ఇంకా నాకు ఎలాంటి పదవులు అవసరం లేదన్నారు. నాకు ఎవరితో పోటీ లేదన్నారు. అయ్యే పనిని అవుతుందని, కాని పనిని కాదు అని ఖచ్చితంగా మాట్లాడుతానని, అది నాస్వభావం అని ప్రకటించారు. ఇంకా పార్టీలో కొత్త, పాత అనే తేడా లేదన్నారు. మనందరం ఒక కుటుంబంలా కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. రానున్న 18నెలల్లో స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రస్తుత, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాత పరీక్ష లేకుండ రెగ్యూలర్ చేయాలి

- డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట 48 గంటల నిరసన
- వంటావార్పు చేసి అక్కడే నిద్రించిన ఏఎన్ఎంలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు, ఆర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వరంగల్ లోని డీఎంహెచ్ఓ కార్యాలయాల ఎదుట 48 గంటల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వంట వార్పు చేసి కార్యాలయం ఎదుటే నిద్రపోయారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ తెలిపారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జె.సుధాకర్, శ్రీనివాస్, సుజాత, సరోజ, చంద్రకళ, ప్రభావతి, సాంబలక్ష్మి, మంజుల, పుష్పలత, విజయ, కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పనులు నిలిపివేయండి

## వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆజంజాహి మిల్లు కార్మిక భవనం స్థల వివాదంలో కీలక మలుపు తిరిగింది. గురువారం ఉదయం కార్మిక భవన స్థలాన్ని పరిశీలించిన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్ హెచ్చరించారు.

# మొగులయ్య మృతికి పలువురి సంతాపం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి చెందడంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. మొగులయ్య పాట ద్వారా తెలంగాణ జీవనాన్ని ఆవిష్కరించారని, మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసారని దయాకర్ రావు అన్నారు. మానవ సంబంధాలు బతికున్నన్ని రోజులు మొగులయ్య బతికే ఉంటారని ఈ సందర్భంగా వెల్లడించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి భగవంతుడిని ప్రార్థించినట్లు ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతిపై మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం ప్రకటించారు. మొగిలయ్యి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com